



# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

ఆదివారం 20 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2





## సూర్యాపేట పట్టణ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలో శుక్రవారం జరిగిన బంద్ కు పూర్తిగా సహకరించిన వర్తక వ్యాపార వర్గాలకు , హోటల్స్ యజమానులకు మెకానిక్ లకు, లాయర్స్ కు బందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బుల్లెట్ ట్రైన్ సాధన సమితి జేఏసీ ధన్యవాదాలు తెలిపింది. శనివారం సుధా బ్యాంకు ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎండలను కూడా లెక్క చేయకుండా పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు బందులో పాల్గొన్నారని తెలిపారు. సూర్యాపేట ప్రజల ఐకమత్యాన్ని ఈ బంద్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశామని, బంద్ కు మద్దతుగా నిలిచిన పాఠశాల కళాశాలల యజమానులకు ధన్య వాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయ సంఘాలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలియజేశారు. బంద్ లో బ్యాంకులు, కార్పొరేట్ సంస్థలు షాపింగ్ మాల్స్ కూడా స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారని చెప్పారు. సూర్యాపేట బంద్ బుల్లెట్ ట్రైన్ సాధనలో ఒక కీలకమైన సంఘటన అని ఈ సందర్భంగా పలువురు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పెద్దిరెడ్డి రాజా, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మల్లు, నాగార్జున రెడ్డి , నెమ్మది వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, మందాడి డేవిడ్, కొత్తపల్లి శివకుమార్, చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, ఎల్గూరి రామ్మూర్తి , కర్నాటి కిషన్, పెద్దిరెడ్డి గణేష్, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకిరామిరెడ్డి, భూపతి రాములు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఇంటి స్థలాల రిలే నిరాహార దీక్ష కు సంఘీభావం

భానుపురి/మాడుగులపల్లి

జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలో మాడుగులపల్లి మండలానికి చెందిన పత్రికా విలేకరులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ మాడుగులపల్లి మండల అధ్యక్షుడు షేక్ . రసూల్, ప్రధానకార్యదర్శి దర్శనం రాంబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ, హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల విలేకరులు బొంగ రాల శ్రీనివాస్, చక్రపాణి, గంట రవి, పెరమళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపం వద్ద ఇరుముడి సినిమా సందడి



భానుపురి/సూర్యాపేట టౌన్

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని 23 వ వార్డు రాజీవ్ నగర్ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ వారు ఏర్పాటుచేసిన వినాయక మండ పం వద్ద భక్తి భావంతో ఇటీవల ప్రజల ముందుకు వచ్చిన ఇరుముడి సినిమా ప్రదర్శించడంతో సందడి వాతావరణం నెలకొంది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా కాలనీవాసులు భారీ సంఖ్యలో మండపం వద్దకు చేరుకుని సినిమాను వీక్షించారు.

## కుమ్మరి బజార్ లో అన్నదానం

భానుపురి/సూర్యాపేట కల్చరల్

శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కుమ్మరి బజార్‌లో నెలకొల్పిన గణేష్ మండపం ప్రాంగణంలో అన్నదానం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



## శ్రీ సాయిగ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

భానుపురి /సూర్యాపేట కల్చరల్

శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సాయిగ్లోబల్ యాజమాన్యం మట్టి వినాయకున్ని ప్రతిష్టించి అన్నప్రసాద వితరణ చేయడం అభినం దనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేధిత లక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్డులోని శ్రీ సాయి గ్లోబల్ మల్టీబ్రాండ్ సర్వీసెస్ లో నిర్వహకులు దారపునేని శ్రీనివాస రావు ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆమె అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాల్లో అన్నదానాన్ని మహాదానంగా భావిస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరు భక్తిమార్గాన్ని ఎంచుకోవడంతో మానసిక ప్రశాం తతను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక కౌన్సిలర్ రాపర్తి భవానిశ్రీనివాస్, సర్పంచ్ లావుడ్యా శ్రీలతబాలాజీ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస నాయుడు, వల్లెం శేఖర్, కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, రేపాల శ్రీనివాస్, గొట్టిపర్తి శ్రీకాంత్, దారపునేని వెంకటేశ్వర్లు, రాజేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

-వైఎన్ పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

భానుపురి/సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలోని 30వ వార్డు హైటెక్ కాలనీ ఇందిరా నగర్ లో వైఎన్ పీఎస్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవా లలో భాగంగా శనివారం రాత్రి దాసరి పవన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినా యకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. గణనాధుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. తమ యూత్ ఆధ్వర్యంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్సా మల్సూర్ గౌడ్, పాలకుర్తి వెంకట్ గౌడ్, ముక్కిడి యాదగిరి, శ్రీధర్, సోమా ప్రవీణ్, జితేందర్, రాచూరి నవీన్,దాసరి నవీన్, సైదులు, సాయి, రాచూరి నాగేందర్, అంజన్, ముక్కిడి బాలు గౌడ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. పంట నష్టంపై సమగ్రంగా అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యం. వి.ఎన్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 శాతం పంటలు ఎండిపోయిన నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు కేంద్రం రూ.30 వేల కోట్ల ప్రత్యేక కరువు ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వర్షాలు తగ్గిపో వడంతో పంటలకు నీరందక రైతులు తీవ్ర ఆందో ళన చెందుతున్నారని జాన్ వెస్లీ అన్నారు. పంటల ను కాపాడుకునేందుకు విద్యుత్ సరఫరా కోసం రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. రైతులకు కనీసం 14 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, సాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూముల ఆక్రమణలపై ప్రభుత్వం, ప్రతిపక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని జాన్ వెస్లీ అన్నారు. 22-ఏ పేరుతో రాష్ట్రంలో మూడు లక్షల ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని ప్రభుత్వం చెబుతోందని, వాస్తవంగా దాదాపు 30 లక్షల ఎకరాల భూములు ఆక్రమణకు గురయ్యా యని సీపీఐ(ఎం) పేర్కొంటో ందన్నారు. ఈ వ్యవహారంపై రాజకీయ ఆరోపణలకు తావుల ేకుండా సమగ్ర కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయి ంపుల వ్యవహారంలో ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటును సీపీఐ(ఎం) స్వాగతిస్తోందని జాన్ వెస్లీ తెలిపారు. పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేల పైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌ను యథావిధిగా కొనసాగించాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ఇస్తోం దని, ఇప్పటికే ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొం టున్నామని తెలిపారు. జిల్లాకు ప్రయోజనం చేకూర్చేలా బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని సూర్యాపేట మీదుగా ఖరారు చేయాలని కోరారు.





## ఉధృతంగా సాగుతున్న పోస్ట్ కార్డు ఉద్యమం




భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట మీదుగా రైల్వే లైన్ సాధించేవరకు మా పోరాటం ఆగదు అంటూ రైల్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి లక్ష కార్డుల ఉద్యమం తలపెట్టిన నేపథ్యంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.అందులో భాగం గా రైల్వే సాధన సమితి నిర్వాహకులు దేగల జనార్ధన్, చింతల పాటి చిన శ్రీరాములు, రాచూరి ప్రతాప్,సముద్రాల రాంబాబు, మంజుల తదితరులు చురుకుగా పాల్గొని ఉత్తరముల పై సంతకాల సేకరణలో బిజీగా ఉన్నారు. శనివారం వరకు సుమారు 10 వేల కార్డ్స్ పై సంతకాలు సేకరించినట్లు నిర్వహకులు తెలిపారు. రైల్వే సాధన కొరకు జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి అని తెలిపారు.

## శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో ఘనంగా గణపతి పూజలు







భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో శనివారం సాయంత్రం అపార్ట్మెంట్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద గణపతి పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద పండితులు గంగాధర్ శర్మ ఈ పూజలను మహిళలచే ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు.

## శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో ఘనంగా గణపతి హోమం







భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో ఆదివారం తెల్లవారు జామున అపార్ట్మెంట్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గంగాధర్ శర్మ ఈ పూజలను ర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దంపతులు పాల్గొని హోమం నిర్వహించారు.. అన్న దానం నిర్వహించనున్నారు.

## "జాహ్నవి టౌన్ షిప్ లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

భానుపురి/సూర్యాపేట కల్చరల్



స్థానిక జాహ్నవి టౌన్ షిప్ కాలనిలో జాహ్నవి కమిటి అధ్యక్ష కార్యదర్శులు గోంద్ర్యాల అశోక్, ప్రేం కుమార్ ల ఆద్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు విగ్రహ సమర్పకులు వోలేటి రాధాకృష్ణమాచార్య, శివాజి, బాదిని శ్రీనివాస్ వోలేటి రాజీవ్ నిర్వహణలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నవి. ఆదివారం కుంకుమపూజ నిర్వహించనున్నట్లు కమిటి వారు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా బుద్ధ శ్రీనివాస్ గుప్తశ్రవణ్ కుమార్ గుప్త అన్న దాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

## బుల్లెట్ ట్రైన్ కొరకు రిలే నిరహార దీక్షలు



భానుపురి/సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమానికి రిలే నిరాహార దీక్షలు ఆగి పట్టని మాజీ మున్సిపల్ చైర్మన్ గుత్తికొండ సత్యనారాయణ అన్నారు. 37వ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారికి శనివారం ఆయనసంఘీభావం తెలుపుతూ మాట్లాడారు.సూర్యాపేటకు ముందుగా ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 మీదుగా అలాట్మెంట్ చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని గత 60 రోజులుగా ఉద్యమం కొనసాగుతున్నప్పటికీ 37రోజులుగా దీక్ష చేస్తున్న పాలకులు పట్టించుకోక విచారకరమన్నారు.సూర్యాపేట ప్రజల చిరకాల ఆకాంక్ష బుల్లెట్ ట్రైన్ సాధించుకోవడం కొనసాగుతున్న ఉద్యమానికి సంపూర్ణ సహకారమిస్తూ బుల్లెట్ ట్రైన్ వచ్చే వరకు ఉద్యమ సాధనకు పాటుపడతామన్నారు. బుల్లెట్ ట్రైన్ ఉద్యమం మారుమూల ప్రాంతాల్లోని సామాన్య ప్రజలకు చేరిందని ఇక బుల్లెట్ ట్రైన్ ఇవ్వకపోతే సూర్యాపేట జిల్లా ప్రజలు వదిలే పరిస్థితి లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న గీత కార్మికులకు పులదండలు వేసి ఆహ్వానించారు.

## శ్రీ వాసవి రక్షణ కవచం లో భాగస్వామ్యం కావాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



శ్రీ వాసవి రక్షణ కవచం లో ఆర్యవైశ్యులు భాగస్వామ్యం కావాలని, పేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని శ్రీ వాసవి రక్షణ కవచం నిర్వాహకులు బచ్చు పురుషోత్తం తెలిపారు. శని వారం వారు మాట్లాడుతూ శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా ఆర్యవైశ్యుల నుండి ప్రతినెల 100 రూపాయలు సేకరించి ప్రతినెల ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి రూ. 10 వేల రూపాయల సహాయం చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు శ్రీ వాసవి రక్షణ కవచం లో స్వచ్ఛందంగా 173 మంది సభ్యులుగా భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. సూర్యాపేటకు చెందిన నీలా రాజ్యలక్ష్మి ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో తొంటి ఆపరేషన్ నిమిత్తం రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహకారం మొదటి నెల అందించినట్లు తెలిపారు.సుమారుగా 500 మంది సభ్యులుగా చేర్చి ప్రతినెల 50 వేల రూపాయలు 5 గురు పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించటమే దిశగా ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు.అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్యులను సహాయం చేసేందు కు శ్రీ వాసవి రక్షణ కవచం లో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సభ్యులుగా చేరి సహకరించాలన్నారు. ఆసక్తి గలవారు సెల్: 9848022520 కు ఫోన్ పే చేయాలని తెలిపారు.

## మెగా జాబ్ మేళాలో పాల్గొన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే బిఎల్ఆర్

భానుపురి/మిర్యాలగూడ

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కోదాడ పట్టణంలో మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి మెగా జాబ్ మేళాలో ఎంపికైన యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత తమ విద్యా అర్హతలు, నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని అందుబాటు లో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి మెగా జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు లభించడం అభినందనీయమన్నారు.





యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు చేస్తున్న కృషికి ఆయన అభినందనలు తెలిపారు. ఉద్యోగాలు పొందిన యువతీ యువకులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.